**Total No. of Pages :** 2

Register Number :

**5005**

Name of the Candidate :

**B.A / B.Sc./B.C.A./B.Music/B.Dance/B.F.A. (DGT)/B.F.T.T.**
**DEGREE EXAMINATION DECEMBER 2014.**

**(TELUGU)**

**(FIRST YEAR)**

**(PART I)**

**515/114 — POETRY AND GRAMMAR**

**(Candidates joined during 2009-10 and after)**

Time : Three hours | Maximum : 100 marks

---

1. క్రింది వాటిలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి : **(20)**

   (a) వినుము విదర్భదేశమున వీరుడుకుండిన భర్త భీష్మకుం
   డను నొక దొడ్డరాజు గలడాతని కేవురు పుత్రులగ్రజుం
   డనఘుడు రుక్మినా బరగు నందఱకుం గడగొట్టు చెల్లెలై
   మనుజవరేణ్యా! పుట్టెనొక మానిని రుక్మిణీ నాప్రసిద్ధయై.

   (b) ఏయే వేళల పూసేపువ్వుల
   ఆయావేళల అందించి
   బంగరు దుర్గను భక్తితో కొలిచెను
   పుత్తడి బొమ్మా పూర్ణమ్మా
   ఏయే ఋతువుల పండేపళ్ళను
   ఆయా ఋతువుల అందించి
   బంగరు దుర్గను భక్తితో కొలిచెను
   పుత్తడి బొమ్మా పూర్ణమ్మా.

2. క్రింది వాటిలో ఒక దానికి వ్యాసరూప సమాధానం రాయండి : **(20)**

   (a) రాయప్రోలు వారి ఆంధ్రాభిమానం వివరించండి.

   (b) రుక్మిణీ కళ్యాణ వైశిష్ట్యం.

3. క్రింది వాటిలో ఒక దానికి వ్యాసరూప సమాధానం రాయండి. **(20)**

   (a) 'ప్రబోధము'లో రాయప్రోలు వారి సందేశం వివరించండి.

   (b) పూర్ణమ్మ వ్యక్తిత్వం.

4. క్రింది వాటిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : **(4 × 5 = 20)**

   (a) చల్లుడాంధ్రలోకమున నక్షతలు నేడు

   (b) పాడరా నీ వీర భావ భారతము

   (c) బాల చికుర విహిత ఫాలయగుచు

   (d) గలసి పఱచి గెలుపవలదె గతలబహుళతన్

   (e) అందాక లేదు విశ్రాంతి మనకు

   (f) వెఱక లేటి కిట్టు లెడల విడువ.

5. ఆటవెలది పద్య లక్షణాలను రాయండి : **(5)**

6. క్రింది గేయానికి భావం రాయండి : **(15)**

అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు,
ఓరుగల్లున రాజ వీరలాంఛనముగ
బలు శస్త్రశాలలు నిలుపునాడు,
విద్యానగర రాజవీథుల గవితకు
పెండ్లి పందిళ్ళు కప్పించునాడు,
పాట్నూరికి సమీపమున నాంధ్ర సామ్రాజ్య
దిగ్జయ స్తంభ మెత్తించునాడు;
ఆంధ్ర సంతతికే మహితాభిమాన
దివ్యదీక్షా సుఖ స్ఫూర్తి తీవరించె
నామహావేశ మర్థించి యాంధ్రులారా
చల్లుడాంధ్రలోకమున నక్షతలు నేడు.

---